నేటి దినపత్రిక
# సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
గురువారం 30 , నవంబర్ 2023



## జిల్లాలో 24 మోడల్ పోలింగ్ స్టేషన్స్



4 లో..

# ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి



2 లో..

**- ఆర్వో కే కృష్ణవేణి**

**నర్సంపేట ప్రతినిధి : మేజర్ న్యూస్ (సూర్య ):** సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా గురువారం పోలింగ్ నిర్వహించుటకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆర్వో కే కృష్ణవేణి తెలిపారు. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కేంద్రాలు పనిచేస్తాయని, నియోజక వర్గాలలో మొత్తం 16 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని, ఓటింగ్ ప్రశాంతంగా జరుగుటకు పొలిటికల్ పార్టీలు,ప్రజలు సహకరించాలని ఆమె అన్నారు.నర్సంపేట నియోజక వర్గంలో మొత్తం ఓట్లు 2 32, 179 అని అందులో పురుషులు 1,14, 358, మహిళలు 1,17, 815 ఉన్నారని అన్నారు.

## ఎన్నికల సందర్భంగా పటిష్టమైన భద్రత

- ఎన్నికల విధుల్లో 2 వేల మంది పోలీసు సిబ్బంది
- ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి




2 లో..

## టిఆర్ఎస్ నేత ఇంట్లో గుట్టలు గుట్టలుగా నోట్ల కట్టలు భారీగా నగదు పట్టివేత



2 లో..

# ఎన్నికల సందర్భంగా పటిష్టమైన భద్రత




## జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి నవంబర్ 29 మేజర్ న్యూస్: జిల్లాలో ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో పోలీసు బలగాల డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ వద్ద ఎస్పి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... శాంతి యుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లాలో సుమారు 2 వేల మంది, ఛత్తీస్ ఘడ్ హెూ%శీ%గార్డులు, సిఆర్పిఎఫ్ జిల్లా పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా పరిధిలో భూపాలపల్లి , మంథని నియోజక వర్గాలు ఉన్నాయన్నారు. బందోబస్త్ లో భాగంగా ప్రత్యేక పెట్రోలింగ్, పార్టీలు, రూట్ మొబైల్స్, క్విక్ రియాక్షన్ టీమ్స్ స్ట్రయికింగ్ ఫోర్స్ స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్ ,10 సిఆర్పిఎఫ్ కంపెనీల కేంద్ర బలగాలను, జిల్లా పోలీసుల సేవలను వినియోగిస్తున్నామని, ఎలాంటి ఘటనలు లేకుండా ఎన్నికలు ప్రశాంత%శీ%గా ముగిసేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.జిల్లాలో మొత్తం 405 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, ఇందులో మావోయిస్ట్ ప్రభావిత పోలింగ్ స్టేషన్లు 76, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 102 ఉన్నాయన్నారు. మావోయిస్ట్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ప్రశాంత పోలింగ్ నిర్వహణ కోసం అదనపు పోలిసు బలగాలను మోహరించామని ఎస్పి పేర్కొన్నారు. పటిష్ట భద్రత మధ్య ఈవీఎం లను పోలింగ్ కేంద్రాలలకు తరలిస్తామని అన్నారు. ఎన్నికల సందర్భంగా 2 అ%శీ%తర్ రాష్ట్ర, 3 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు చేపడుతున్నామని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఎవరైనా చట్ట వ్యతిరేఖ చర్యలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ భారత ఎన్నికల సంఘం జారీ చేసిన నియమాలను అమలు చేస్తూ,ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు జిలాల్లో ఎన్నికల నియామావళి ఉల్లంఘన కేసులు 18 నమోదు కావడం జరిగిందని అన్నారు.జిల్లా ప్రజలు, ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు, పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల ను పండగలా జరపుకోవాలని, ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికల నియమావళి పాటిస్తూ, స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పి కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డి.ఎస్.పి రాములు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి



బుధవారం మార్కెట్ యార్డు గోదాం 9 లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఈవి ఎం,వి వి పరికరాల పంపిణీ ఏర్పాట్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని, మొత్తం సెక్టర్లు 34, అందులో 3 రిజర్వు అని,33 రుట్లు లో పోలింగ్ సిబ్బంది తో పాటు ఎవియం , వివి ప్యాట్ లను సంబంధిత పోలింగ్ కేంద్రాలకు పోలీసు భద్రతతో తరలించడం జరిగిందని కృష్ణ వేణి తెలిపారు. 150 వెబ్ క్యాస్టింగ్, 41 క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లు,62 మైక్రో అబ్జర్వర్ల్ ను ఆలాట్ చేయడం జరిగిందని, పోలింగ్ అధికారులు 325,సహాయ పోలింగ్ అధికారులు 325,అదనపు పోలింగ్ అధికారులు 650 ఉన్నారని ఆమె అన్నారు.

మొత్తం పోలింగ్ సిబ్బంది 1300 కాగా 77 రిజర్వు గా ఉన్నారని,పోలింగ్ కి 707 బ్యాలెట్ యూనిట్స్,353 కంట్రోల్ యూనిట్స్,వివి ప్యాట్స్ 396 లు వినియోగించడం జరుగుతుందని ఆమె అన్నారు. నియోజక వర్గం లో 5 చొప్పున మోడల్ పోలింగ్ కేంద్రాలను,మహిళ పోలింగ్ కేంద్రాలు,పిడబ్ల్యూపి పోలింగ్ కేంద్రాలు,యూత్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాట్లు చేశామని అన్నారు.

**డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ను పరిశీలించిన అధికారులు**

పోలింగ్ అధికారులకు ఇవియం, వివి ప్యాట్ ల పంపిణీ ఏర్పాట్ల ను పరిశీలించిన సాధారణ పరిశీలకులు షణ్ముఖ రాజన్ , జనరల్ , జడ్పీ సీఈవో రాంరెడ్డి , ఏసిపి తిరుమల్ ,ఎస్ఐ రవి, సంబంధిత ఎన్నికల అధికారులు, నర్సంపేట తహసీల్దార్ విశ్వ ప్రసాద్,నల్లబెల్లి తహసీల్దార్ రాజేష్,ఖానాపూర్ కిరణ్, నేక్కొండ తహసీల్దార్ రాజ్ కుమార్, దుగ్గొండి తహశీల్దార్ రవి చెంద్ర, చెన్నారావు పేట తహశీల్దార్ ఫణి కుమార్, రెవిన్యూ అధికారులు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నేత ఇంట్లో గుట్టలు గుట్టలుగా నోట్ల కట్టలు భారీగా నగదు పట్టివేత

**వర్ధన్నపేట నవంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య**

పోలింగ్ దగ్గర పడుతుండడంతో బిఆర్ఎస్ నాయకులు ఓటర్లను ప్రోలోభకు గురి చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు మంగళవారం రాత్రి వర్ధన్నపేట మండలం బొక్కలగూడెం గ్రామంలో బిఆర్ఎస్ బూత్ కన్వీనర్ ఇంట్లో భారీ ఉందన్న సమాచారంతో తక్కలపల్లి వెంకటేశ్వరరావు ఇంట్లో పోలీసులు,ఎన్నికల అధికారులు తనిఖీలు చేపట్టి 7 లక్షల 50 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడ్డ నగదుకు సరైన పత్రాలు చూపకపోవడంతో నగదును స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇట్టి నగదు ఓటర్లకు పంచడానికి సిద్ధం చేసుకున్నట్లు అనుమానం. తక్కలపల్లి వెంకటేశ్వరరావు, బత్తుల సాయి,మనోహర్ అనే ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు వర్ధన్నపేట ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. టిఆర్ఎస్ పై ప్రజల్లో వ్యతిరేకత ఉండటం వల్లనే నగదు మద్యాన్ని మంచి ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసిందని ప్రతిపక్ష పార్టీల నేతలు చర్చించుకుంటున్నారు.



# ఓటే రాజకీయ నాయకుల తలరాతలు మార్చే ఆయుధం

**తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రామోస్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఓటు హక్కుపై అవేర్నెస్ ప్రోగ్రాం..**



**హనుమకొండ బ్యూరో నవంబర్ 29 మేజర్ న్యూస్** (సూర్య) ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరికి రాష్ట్రవ్యాప్తంగా రామోస్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సంస్థ సభ్యులందరూ ఓటు హక్కు పై అవగాహన సదస్సులు నిర్వహించి ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అవగాహన సదస్సు ఏర్పాటుచేసి ప్రజలలో అవేర్నెస్ తీసుకురావడం కొరకు కృషి చేయాలని సంస్థలో ఉన్న సభ్యులకి సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సదస్సులో జాతీయ చైర్మన్ తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రాముఖ్యత సభ్యులందరికీ వివరిస్తూ ఇది ప్రతి ఊరిలో ప్రతి ఒక్కరికి పోయే విధంగా చూడాలని సభ్యులకు తెలియజేస్తూ ఓటు హక్కు వజ్రాయుధం ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు. ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకొన్నప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుంది. ఓటు హక్కు పవిత్రమైనది, పరిపాలన విధానానికి ఆయుధం లాంటిది. ఓటు హక్కు వజ్రాయుధం

ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు. ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకొన్నప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుంది. ఓటు హక్కు పవిత్రమైనది, పరిపాలన విధానానికి ఆయుధం లాంటిది. అందుకే ఎలాంటి ప్రలోభాలకు తలవంచకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి. ప్రపంచంలో ప్రజాస్వామ్యానికి దిక్సూచి అయిన ఓటును వినియోగించుకోవటం ప్రజల ప్రధాన కర్తవ్యం. అప్పుడే దానికి సార్థకత ఉంటుంది. నిజమైన ప్రజాస్వామ్యానికి పునాది ఓటు. అందుకే ఎవరూ ఓటు అనే విలువైన ఆయుధాన్ని నోటుకు అమ్ముకోవద్దు. మనం వేసే ఓటుతోనే నవసమాజ నిర్మాణం సాధ్యమవుతున్నది. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైన వజ్రాయుధం. 'ప్రజల చేత ఎన్నుకోబడి, ప్రజల కొరకు పనిచేస్తూ , ప్రజలే పాలకులుగా గల పాలన విధానమే ప్రజాస్వామ్యం'. మనది సర్వస్వతంత్ర భారతదేశం. 'లౌకిక, సామ్యవాద, సర్వసత్తాక, ప్రజాస్వామిక' దేశమని మన రాజ్యాంగంలో మనమే చెప్పుకున్నాం. స్వేచ్ఛా సమానత్వం మన దేశ ఆదర్శం. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా సమాజంలోని ప్రతి ఒక్కరూ సమానమని, అందరికీ సమానమైన స్వేచ్ఛ, హక్కులు ఉండాలని రాజ్యాంగంలో రాసుకున్నాం. వ్యక్తులు లేనిదే సమాజం లేదు. సమాజంలో అంతర్భాగం కాకుండా ఏ వ్యక్తీ విడిగా మనుగడ సాగించనూలేడు. అందుకే 'అందరి కోసం ఒక్కడు నిలిచి, ఒక్కని కోసం అందరు కలిసి, ప్రజాస్వామ్య మనుగడను కాపాడుకోవాలంటే ఓటు హక్కు ఒక్కటే మార్గం. ఓటుహక్కు దేశ చరిత్రనే మార్చేయగల ప్రజాస్వామ్య ఆయుధం. కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే భేదం లేకుండా దేశంలో నివసించే 18 ఏండ్లు నిండిన పౌరులందరికీ భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ప్రకారం ఓటు హక్కు కల్పిస్తున్నది. తద్వారా సమర్థులైన పాలకులను ఎన్నుకునే అవకాశాన్ని కల్పించింది. అందుకే ఓటును దుర్వినియోగం చేయకుండా దానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి సరైన నాయకున్ని ఎన్నుకున్నప్పుడే దానికి సార్థకత. సమాజంలో ప్రతి పౌరుడికి ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదే. ఎన్నికల్లో తమకు నచ్చిన అవినీతి రహిత పాలన అందించే సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకునే హక్కు ఈ ఓటు ద్వారానే సాధ్యపడుతుంది. ప్రజాస్వామ్య విలువలున్న సమాజమే ప్రజా సంక్షేమానికి నాంది పలుకగలదు. పౌరుడి అస్తిత్వానికి ప్రతీక. ప్రపంచ స్థితి, గతులను మార్చే శక్తి ఓటుకు ఉన్నది. ఒక వ్యవస్థకు ప్రజా ప్రతినిధి ఎంత అవసరమో, ఆ ప్రజా ప్రతినిధిని ఎన్నుకునేందుకు ఓటు అంతే అవసరం. కానీ చాలామంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలి. మనం బాగుపడాలి అనే తాపత్రయం ఉండడమే కాదు ఓటూ ముఖ్యమే. అందుకే భారత ప్రజాస్వామ్య పరిరక్షణకోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యంగా ఓటు వేయాలి. భారత రాజ్యాంగం పౌరులందరికీ సార్వత్రిక వయోజన ఓటు హక్కును కల్పించింది. 1907లో ఏర్పడిన రాయల్ కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఓటు హక్కుపై చేసిన సిఫారసుల ఆధారంగా 1909 కౌన్సిల్ చట్టం ప్రాతిపదికన భారతీయులకు ఓటు హక్కు కల్పించారు. 1919 కౌన్సిల్ చట్టం ఈ హక్కును కొంతమేర విస్తృత పరిచింది. 1935 భారత ప్రభుత్వ చట్టం ద్వారా ఈ హక్కును 10.6 శాతం పౌరులకు కల్పించారు. రాజ్యాంగ పరిషత్, ఎన్నికల సందర్భంగా 28.5శాతం ప్రజలకు దీన్ని విస్తరింపచేశారు. ప్రజాస్వామ్య విధానానికి కట్టుబడి ఉండేలా రాజ్యాంగం భారత పౌరులకు సార్వత్రిక వయోజన ఓటు హక్కును కల్పించింది. ప్రజాస్వామ్యంలో సమానత్వ సూత్రాన్ని అనుసరించి 325 అధికరణం ప్రకారం ఒక వ్యక్తికి ఒక ఓటు మాత్రమే ఉంటుంది. కుల, మత, వర్గ, వర్ణ, జాతి, ప్రాంతం, లింగ భేదాలు వంటి తేడాలతో ఏ ఒక్క వ్యక్తికి ఓటు హక్కు నిరాకరించకూడదంటూ నిబంధనలు జారీ చేసింది. 1988 లో 61వ రాజ్యాంగ సవరణ ద్వారా అప్పటి కేంద్ర ప్రభుత్వం ఓటు హక్కు వయో పరిమితిని 21ఏండ్ల నుంచి 18ఏండ్లకు తగ్గించి అత్యంత ప్రాధాన్యం కలిగిన హక్కుగా ప్రాముఖ్యతను చేకూర్చింది. ప్రస్తుతం దేశంలో ఓట్లు వేయడం కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారు. రాజకీయ నాయకులు నోటు అనే తాయిలాన్ని ప్రజలకు పంచి ఓటును బలహీనపరిచి గెలుపును పటిష్టం చేసుకుంటున్నారు. మనమంతా నోటు తీసుకుని ఓటు వేస్తే నాయకులను ప్రశ్నించే హక్కుని కోల్పోతాము. గెలిచిన నాయకుడు డబ్బుకు అమ్ముడుపోయి అవినీతి, కుళ్లు రాజకీయాలతో ప్రజలను తప్పుడు దారిలోకి తీనుకొనిపోతున్నాడు. భారతదేశంలో ప్రజాస్వామ్యంపరిఢవిల్లాలన్నా, సాంఘిక, ఆర్థిక, సమానత్వాన్ని సాధించాలన్నా, మన జీవితాలు, తల రాతలు మారాలన్న అది పారదర్శకమైన ఎన్నికలు, నిజాయితీపరులైన నాయకుల వల్లనే సాధ్యం. మనం వేసే ఓటుతోనే నవ సమాజం నిర్మితమవుతుంది. మనం వేసే ఓటే మన భవిష్యత్తు, రాబోయే తరాల మనుగడను నిర్ణయించేది ఓటే. రాజకీయ నాయకుల తల రాతల్ని మార్చే ఆయుధం ఓటు. అందరూ ఓటు వేసినపుడే, రాజ్యాంగం కల్పించిన హక్కుకు సార్థకత లభిస్తుంది. దేశ దిశ, దశను ఓటు మారుస్తుంది. మనం ఓటువేసేది బంగారు భవిష్యత్తు కోసమే అనే విషయం మరచిపోకూడదు. ఓటు వేద్దాంమన ప్రాంత, పురోభివృద్ధికి మంచి నేతను ఎన్నుకొని బంగారు బాటలు వేద్దాం. మనం వేసే ఓటే మన భవిష్యత్తు, రాబోయే తరాల మనుగడను నిర్ణయించేది ఓటే. రాజకీయ నాయకుల తల రాతల్ని మార్చే ఆయుధం ఓటు. అందరూ ఓటు వేసినపుడే, రాజ్యాంగం కల్పించిన హక్కుకు సార్థకత లభిస్తుంది. దేశ దిశ, దశను ఓటు మారుస్తుంది. మనం ఓటువేసేది బంగారు భవిష్యత్తు కోసమే అనే విషయం మరచిపోకూడదు అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ దండ సంపత్ రెడ్డి, రామ్ రెడ్డి, తెలంగాణ స్టేట్ చైర్మన్ వి.తిరుపతి రెడ్డి, తెలంగాణ స్టేట్ వర్కింగ్ చైర్మన్ జీవి రమణరావు, హనుమకొండ జిల్లా జనరల్ సెక్రెటరీ క్రాంతి కుమార్, జనగామ జిల్లా చైర్మన్ మరపక కుమార్, హనుమకొండ జెయింట్ సెక్రెటరీ కోతి రవీందర్, ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మన్ నరసింహ, రంగారెడ్డి జిల్లా చైర్మన్ కొమ్ముల శ్యామ్, శేరిలింగంపల్లి మండల్ చైర్మన్ సూర్య కుమార్, గ్రేటర్ వరంగల్ జనరల్ సెక్రెటరీ పి.సురేందర్, కవిత తదితరులు పాల్గొన్నారు..

## గ్రామాలకు చేరుకున్న పోలింగ్ సిబ్బంది

**ప్రశాంత వాతావరణంలో ఓటు వినియోగించుకోవాలి**

**ఆత్మకూరు సిఐ రవిరాజు**







**ఆత్మకూర్: నవంబర్ 29బీ (సూర్య న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో నేడు జరగనున్న శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలకు పోలింగ్ సిబ్బంది భద్రతా సిబ్బంది బుధవారం నాటికి చేరుకున్నట్లు స్థానిక సీఐ రవిరాజు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో శాంతియుత వాతావరణంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ నిర్వహించుకోవాలని ప్రజలకు వివిధ పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. అదేవిధంగా ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద 144 సెక్షన్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నూరు శాతం ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎస్సైలు ప్రసాద్, రాజేష్ రెడ్డి పోలింగ్ సిబ్బంది బిఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద తండ్రి, కుమారుడు, కూతురు

వరంగల్ లీగల్: నవంబర్ 29 :మేజర్ న్యూస్( సూర్య) ప్రభుత్వ ఉద్యోగస్తులైన తండ్రి, కుమారుడు, కూతురు రాష్ట్ర ఎన్నికల విధుల్లో భాగంగా కాకతాళియంగా ఒకే చోట కలుసుకున్నారు. ఏనుమాముల మార్కెట్లోని ఎన్నికల సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తున్న తండ్రి, స్కూలు అసిస్టెంట్ టీచర్ గా పని చేస్తున్న కూతురు శాంతి, అలాగే కానిస్టేబుల్ గా పనిచేస్తున్న కుమారుడు వీరస్వామి బుధవారం ఒకే చోట ఎన్నికల నిర్వహణలో కలుసుకున్నందుకు సంతోషం వ్యక్తపరిచారు



# దమ్మన్నపేటలో ఎలుగుబంటి కలకలం



**వలకు చిక్కుకున్న పిల్ల ఎలుగుబంటి**

వర్ధన్నపేట నవంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామ శివారులో దారితప్పి మూడు ఎలుగుబంట్లు సంచరిస్తున్న క్రమంలో ఏవీఎస్ రెడ్ వ్యవసాయ క్షేత్రంలో అడివి జంతువుల నుండి పంటను రక్షించేందుకు అమర్చిన వలలో చిక్కుకున్న పిల్ల ఎలుగుబంటి. ఆ పిల్ల ఎలుగుబంటి కోసం మరో రెండు పెద్ద ఎలుగుబంట్లు పెద్దగా అరవడంతో గ్రామానికి చెందిన కొంతమంది రైతులు వెళ్లి చూడగా వలలో చిక్కుకున్న పిల్ల ఎలుగుబంటి కోసం తల్లి ఎలుగుబంటి అరుస్తుండడంతో భయాందోళనకు లోనైనా గ్రామస్తులు అటివి శాఖ అధికారులకు సమాచారం అందించడంతో వారు పిల్ల ఎలుగుబంటిని బోనులో బంధించి తరలించినారు. పిల్ల ఎలుగుబంటి కోసం తల్లి ఎలుగుబంటి సంచరించవచ్చు అనే అనుమానంతో అటవీ శాఖ అధికారులు దమ్మన్నపేట గ్రామస్తులను , రైతులను హెచ్చరించారు .

# స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు సకల ఏర్పాట్లు**
**అసెంబ్లీ పరిధిలో 317 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహణ**
**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా**
**జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా**
**డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి నవంబర్ 29 మేజర్ న్యూస్: జిల్లాలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా భూపాలపల్లి స్థానిక అంబేద్కర్ స్టేడియం లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు రిజర్వు పోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమన నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు.

భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మొత్తం 317 పోలింగ్ కేంద్రాలను 29 సెక్టార్ లుగా విభజించామని అన్నారు. మన వద్ద 25 శాతం అదనంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంగా వివిప్యాట్ లు అందుబాటులో ఉన్నాయని అన్నారు.

పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన ఈవిఎం యంత్రాలు పంపిణీ చేశామని, ప్రతి సెక్టార్ అధికారి వద్ద 2 బ్యాలెట్ యూనిట్లను,2 కంట్రోల్ యూనిట్లు, 4 వివిప్యాట్ లను రిజర్వ్ కేటాయించడం జరిగిందని, అన్నారు

ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన త్రాగునీటి, టాయిలెట్ ఇతర వసతులు కల్పించామని అన్నారు. దివ్యాంగుల కోసం ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన ర్యాంప్, ట్రై సైకిళ్లు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలోనే పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,ఎన్నికల పరిశీలకులు సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం




**కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ**
**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

జనగామ ప్రతినిధి నవంబర్ 29 మేజర్ న్యూస్( సూర్య): జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, జిల్లాలోని మూడు నియోజకవర్గాలు (098) జనగామ, (100)పాలకుర్తి (099)స్టేషన్ ఘనపూర్ లలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి జరుగుతున్న పనుల గురించి రిటర్నింగ్ అధికారి కార్యాలయాలు పంపిణి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మూడు నియోజకవర్గాలు జరుగు తెలంగాణ రాష్ట్ర సాధారణ ఎన్నికల నిర్వహణ పై తీసుకోవలసిన చర్యలు, జాగ్రత్తలపై సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు,ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలు, ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు , పంపిణీ కేంద్రాల ద్వారా ఎన్నికల సామాగ్రి చేయడం జరుగుతుందని ఎన్నికల విధులలో పాల్గొని సిబ్బంది అధికారులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రతిక్షణం అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. జనగామ జనరల్ అబ్జర్వర్ పి. రమణ సరస్వతి ,తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో సర్వేలను సిస్టం ద్వారా ఎఫ్ఎస్టి టీంల పనితీరు చెక్పోస్టుల నిర్వహణ అని పేరు పరిశీలించారు,రేపు జరగబోయే ఎన్నికలకు జిల్లాలో అన్ని విధాల సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో ఆయన వెంట జనగామ , పాలకుర్తి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు రోహిత్ సింగ్, మురళీ కృష్ణ, రాంమూర్తి, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు ఉన్నారు,



## జిల్లాలో 24 మోడల్ పోలింగ్ స్టేషన్స్



మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్29,మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలోని 2 నియోజక వర్గాలలో 24 మోడల్ పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. 101-డోర్నకల్ నియోజక వర్గంలో 12, మహబూబాబాద్ - 102 నియోజక వర్గంలో మరో 12 మోడల్ పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. 17 పోలింగ్ స్టేషన్ లు అర్బన్ లోను, 4 మహబూబాబాద్, 2 మరిపెడ, డోర్నకల్ లో 1 మొత్తంగా 24 మోడల్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. 12 మోడల్ పోలింగ్ స్టేషన్ లకు గాను 5 మహిళలచేత నిర్వహించే పోలింగ్ స్టేషన్ లు ఉండగా, మరో 5మోడల్ పోలింగ్ స్టేషన్ లుగా, 1 దివ్యంగులకు, మరొకటి యూత్ కు ప్రత్యేకంగా పోలింగ్ స్టేషన్ లను ఏర్పాటు చేశామన్నారు.

